



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 03 డిసెంబర్ 2025


# బరిలో నువ్వా..! నేనా..?

## మొదలైన పంచాయతీ ఎన్నికల వేడి

### అభ్యర్థుల వ్యూహాలు.. ఓట్లు రాబట్టే ఆలోచనలు



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

రెండవ విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయబోయే అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. అప్పటినుండి వీడని లెక్కలు కులాలు, వర్గాలు, కుటుంబాల ఓట్ల గణాంకాలు ప్రతి అభ్యర్థి తన గెలుపు అవకాశాలను లెక్కలేసుకుంటూ గ్రామంలోని కులాల వారీగా, వర్గాల వారీగా, కుటుంబాల వారీగా ఓట్ల గణాంకాలను పరిశీలిస్తున్నారు. ఓటుకు ఎంత ఇవ్వాలి? ఎవరిని ఒప్పించాలి? ఎలాంటి అంగీకారాలు ఇవ్వాలి? అనే గణితంలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు. ఎంత ఖర్చు చేస్తే గెలుస్తాం? ఎలాంటి హామీలు ఇస్తే ఓట్లు వస్తాయి? పాతకాలపు "చివరి రెండు రోజుల్లో డబ్బు మద్యం పంచితే ఓట్లు వచ్చేస్తాయి" అనే పద్ధతులు కాలం చెల్లాయి. ఈసారి గ్రామస్తులు అభ్యర్థుల నుండి అభివృద్ధి హామీలు, గతంలో చేసిన సేవలు, భవిష్యత్తులో చేయగల పనులు గురించి క్లారిటీ కోరుతున్నారు. దీంతో అభ్యర్థులు ఖర్చులు, హామీలు, వ్యూహాలు అనేక కోణాల్లో ఆలోచిస్తూ ప్రచారానికి సిద్ధమవుతున్నారు. జహీరాబాద్ మండల పరిధిలోని రాయిపల్లి

మిగతా 2 లో..

## ముసాయిదా విత్తన బిల్లు 2025 పై

# అభిప్రాయ సేకరణ



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముసాయిదా విత్తన బిల్లు 2025 బిల్లుపై క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ కోసం మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు ఉత్పత్తి దారుల సంఘాలు విత్తన ఉత్పత్తిదారులు డీలర్లు రైతుల కు అవగాహన మరియు అభిప్రాయ సేకరణ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రైతులకు

మిగతా 2 లో..



# దార్శనికుల నుంచి ప్రేరణ పొందాలి

# 3 నుండి మూడవ విడత నామినేషన్ల స్వీకరణ

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి**

### అన్ని ఏర్పాట్లు పూర్తి : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్



. గ్రామ పంచాయతీ మూడవ విడత నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మొదటి, రెండవ విడతలలో 17 మండలాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల షెడ్యూల్ ను అనుసరిస్తూ సజావుగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు మూడవ విడతగా కల్హేర్, కంగ్టి ,మనూరు, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాల పరిధిలోని 234 గ్రామ పంచాయతీలు, 1960 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చని తెలిపారు. డిసెంబర్ 05 చివరి తేదీ అని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సాఫీగా జరిగేలా అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు

## "ఇష్టా ఫెస్ట్ - 2025" వేడుకలను ప్రారంభించిన

# ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

- సాంస్కృతిక, క్రీడా వేడుకల్లో విద్యార్థుల సందడి.
- ప్రముఖ అతిథులను ఘనంగా సత్కరించిన ఇష్టా విద్యా సంస్థల యాజమాన్యం.
- విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి : హైకోర్టు అడ్వకేట్ సుంకరి నరేష్.

**పటాన్ చెరు మేజర్ న్యూస్......**

ఐఐటి చుక్కారామయ్య ఇష్టా విద్యాసంస్థలు నిర్వహిస్తున్న "ఇష్టా ఫెస్ట్ - 2025" సాంస్కృతిక, క్రీడా వేడుకల్లో విద్యార్థుల సందడి కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం .




మిగతా 8 లో..



# బరిలో నువ్వా..! నేనా..?



(మొదటి పేజీ తరువాయి..)

(డి) గ్రామంలో గ్రామ పంచాయతీ త్రీవ పోటి నెల కొంది. బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి గంగారం గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి సంజీవరెడ్డి మధ్య గట్టి పోటి కనిపిస్తుంది. త్వరలో గడపగడపకు ఓటు కోసం అభ్యర్థనా నామినేషన్ పర్వం ముగియగానే, అభ్యర్థులు రేపటి నుంచే గ్రామంలో ప్రతియ ఇంటికీ, ప్రతి ఓటరుకీ చేరి తమకు మద్దతు కోరనున్నారు. హెూటళ్ల దగ్గర, చౌరస్తాల్లో, ప్రత్యక్ష ప్రచారం వేడెక్కనుంది. ఎవరు ఏం హామీ ఇస్తారు? ఎవరి మాట ప్రజలకు నమ్మకం కలిగిస్తుంది? అనే పోటీ అభ్యర్థులను కొత్త పరీక్షకు గురి చేయనుంది. ఏది ఏమైనప్పటికీ బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి గోవర్ధన్ రెడ్డి వైపు గ్రామస్థుల చూపు కనబడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ఎవరినీ అదృష్టం వరిస్తుంది?

గ్రామానికి ప్రథమ పౌరుడు ఎవరో సర్పంచ్ కిరీటం ఎవరినీ వరిస్తుందో 14 వ తేదీనే తేలనుంది. అందరి దృష్టి ఇప్పుడు అభ్యర్థుల ప్రచారం. ప్రజల స్పందన, చివరి నిమిషం లెక్కలపైనే నిలిచింది. గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది..! ఇక ఎవరినీ అదృష్టం వరిస్తుందో చూడాల్సిందే..?

## కేజీబీవీ విద్యార్థులకు కంటి పరీక్షలు....

సిద్దిపేట్ మేజర్ న్యూస్



మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంటి వైద్యులు డాక్టర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని అవయవాల్లో కంటే కళ్ళు అత్యంత ప్రధానమని అన్నారు. విద్యార్థులు ఫోన్ టీవీ లకు దూరంగా ఉండాలన్నారు. కంటి చూపు కోసం విద్యార్థులు ఆకుకూరలు తినాలని సూచించారు. పాఠశాలలో 221 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

# ముసాయిదా విత్తన బిల్లు 2025 పై

# అభిప్రాయ సేకరణ

(మొదటి పేజీ తరువాయి..)

దాన్యమైన విత్తనాలను అందిస్తూ రైతుల యొక్క పెట్టిన పెట్టుబడి తగ్గ ఆదాయం పెంపొందించే విధంగా చట్టాల రూపకల్పనలో ఇటు రైతులకు అటు వ్యాపారులకు లాభం చేకూరే విధంగా సమతూకంగా ఎలాంటి కల్తీ విత్తనాలు విక్రయాలు లేకుండా, విత్తన ఉత్పత్తిదారులు నాణ్యమైన విత్తనాలను తయారు చేస్తూ రైతులకు అందించాలని లైసెన్స్ కలిగిన డీలర్ల ద్వారా మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ప్రతి విత్తనానికి బిల్లు తీసుకోవాలని రైతులకు సూచించారు అదేవిధంగా పాత విత్తన చట్టం మరియు విత్తన నియంత్రణ చట్టం లో ఉన్న లోపాలను సవరిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడే విధంగా మరియు ఇతర భాగస్వాములకు లబ్ధి చేకూరే విధంగా ఈ నూతన ముసాయిదా విత్తన చట్టం 2025 పై అవగాహన కల్పిస్తూ క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన సలహాలను స్వీకరించి కేంద్ర వ్యవసాయ శాఖ వెబ్సైట్ నందు ఈనెల 11వ తేదీలోపు వారి సూచనలను సలహాలను పొందుపరచాలని సూచించారు. ముఖ్యంగా విత్తన చట్టం 1966, విత్తన నియంత్రణ చట్టం 1985 లకు మరియు కొత్తగా ప్రవేశపెట్టబడిన ముసాయిదా విత్తన చట్టం 2025 కు గల తేడాలను వివరించడం జరిగింది ముఖ్యంగా గత కాలానికి అనుగుణంగా ఏర్పర్చినటువంటి విత్తన చట్టం మరియు విత్తన నియంత్రణ చట్టం లో పంటల రకాల నమోదు, విత్తల ధ్రువీకరణ, లైసెన్సు దందు లైసెన్స్ రద్దు రకాల చేర్పు, నోటిఫై చేసిన లకాలపై మాత్రమే నియంత్రణ తోటిఫై చేయాలి రకాలపై ఎలాంటి నియతుల లేకపోవడం శిక్షలు ప్రభావతంగా లేకపోవడం విత్తన నియంతరకు ఎలాంటి నిబంధన లేకపోవడం మోసపూరిత మరియు దాసిరకం నాణ్యత విత్తనాల పట్ల రైతుకు నష్టం జరిగిన సందర్భంలో పరిహారం చెల్లించే నిబంధన లేకపోవడం వల్ల రైతుకు ఆర్థిక నష్టం తో పాటుగా కల్తీ విత్తనదారుల పై తీవ్ర స్థాయిలో శిక్షలు లేకపోవడం వల్ల కల్తీ విత్తనాల విక్రయాలు ఎక్కువ అవుతుందో నేపథ్యంలో ముసాయిదా విత్తన చట్టం 2025లో విత్తనాలు మరియు వాటి బాధ్యత నియంత్రించడం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచేలా ఏర్పాటు చేయడం నకిలీ మరియు దాసిరకాల విత్తనాల విక్రయాల అరికట్టడం రైతుల హక్కులను పరిరక్షిస్తూ విత్తన దిగువతులను స్వేచ్ఛీకరించడం అదేవిధంగా విత్తన ఉత్పత్తిదారులకు స్వేచ్ఛాయుతంగా వ్యాపారం చేసుకునే విధంగా అవసరమైన కఠిన నియమ నియమాలను నిబంధన భారాన్ని తగ్గించడం తప్పులకు మరియు ఉల్లంఘనలకు సమర్థవంతమైన శిక్షణ అమలు చేయడం వంటి అంశాలపై అన్ని భాగస్వామ్యుల యొక్క సూచనలను సలహాలను స్వీకరించే ఉద్దేశంతో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఈ దూతల ముసాయిదా విత్తన చట్టం 2025లో 10 అధ్యాయాలు 48 సెక్షన్లు పొందుపరచడం జరిగింది వీటి ద్వారా కేంద్ర విత్తన కమిటీల ఏర్పాటు ఇతర కమిటీల విధులు విత్తన రకాల నమోదుకు సంబంధించిన నిబంధనలు విత్తన ఉత్పత్తిదారులు విత్తన ప్రాసెసింగ్ యూనిట్లు విత్తన వ్యాపారులు పంపిణీదారులు మరియు నర్సరీల నమోదు విత్తనవిక్రయ నియంత్రణ మరియు విత్తన ధ్రువీకరణ సమీక్ష మరియు అప్పిలు విత్తన విశ్లేషణ విత్తన పరీక్ష విత్తనాల దిగుమతి డేరాలు మరియు శిక్ష వడ్డీవి పొందుపరచడం సుదీర్ఘంగా వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, ఈఈ ఇరిగేషన్ శ్రీనివాస రావు ఇతర అధికారులు రైతులు పాల్గొన్నారు





## యాంటి నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తనిఖీలు

రేగోడు మేజర్ న్యూస్:

కిరాణ షాప్స్ లాల్లో యాంటి నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో స్థానిక ఎస్సై పోచయ్య ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన రేగోడుతో పాటు మండలంలోని కొత్వాల్ పల్లి, మర్పల్లి గ్రామాల్లో తఖికి లు నిర్వహించడం జరిగిందని ఎస్సై అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన సేవించిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పెంటయ్య, నార్కోటి డాగ్ స్క్వాడ్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## పార్కర్ పరిశ్రమ లో కార్మికుడి మృతి

### పటాన్ చెరు పారిశ్రామిక వాడలో ఘటన

పటాన్ చెరు మేజర్ న్యూస్



పటాన్ చెరు పారిశ్రామిక వాడ లోని పార్కర్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడు కుమ్మరి కుమార్ (48) ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందాడు. పటాన్ చెరు పారిశ్రామిక వాడలోని పార్కర్ పరిశ్రమలో పెద్ద కంజర్ల గ్రామానికి చెందిన కుమ్మరి కుమార్ ఆరు నెలలుగా కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఫస్ట్ షిఫ్ట్ డ్యూటీకి వచ్చి కంపెనీలో పని చేస్తుండగా ఒక్కసారిగా అపస్మారక స్థితిలోకి వెళ్లి కుప్పకూలాడు. కార్మికున్ని పరిశ్రమ యాజమాన్యం హుటా హుటిన హాస్పిటల్ కు తరలించారు. పరిశీలించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లుగా తెలిపారు . ఇదే విషయాన్ని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు కూడా ధ్రువికరించారు. మృత దేహాన్ని పార్కర్ కంపెనీ వద్దకు తీసుకు వచ్చి యాజమాన్యం నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి

## ముత్తంగిలో మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



**పటాన్ చెరు మేజర్ న్యూస్**

అభివృద్ధి కార్యక్రమాల అంశంలో పరిశ్రమలు తమ సామాజిక సేవ పథకం ద్వారా మరిన్ని నిధులు కేటాయించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగిలో శాండ్విక్ పరిశ్రమ సౌజన్యంతో కోటి రూపాయలతో చేపట్టిన ఆర్వో వాటర్ ఏటీఎం, బయో కంపోసిట్ కేంద్రం, అంగన్వాడి ప్రాథమిక పాఠశాలలపై ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్, సోలార్ స్ట్రీట్ లైట్స్, ఎలక్ట్రిక్ చెత్త సేకరణ ఆటోలను ఆయన ప్రారంభించారు. అనంతరం ముత్తంగి డిఎన్ కాలనీ నుండి పాశమైలారం 100 ఫీట్ల రహదారి వరకు రెండు కోట్ల పదిలక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి మరియు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముత్తంగి అభివృద్ధి కోసం శాండ్విక్ పరిశ్రమ అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమల సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, శాండ్విక్ పరిశ్రమ సిఎస్ఆర్ రెడ్డి రవి అరోరా, సీనియర్ నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు సజావుగా సాగించాలి




**న్యాల్కల్ సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ 3వ దశ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా న్యాల్కల్ మండల అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలు పాటించి నామినేషన్లు వేసుకోవాలని ఎంపీడీఓ షా గుప్తా ఇఫత్ , హద్నూర్ ఎస్ఐ సుజిత్ తెలిపారు. సర్పంచు ఎన్నికల నేపథ్యంలో బుధవారం నుంచి మూడో విడత ఎన్నికల సందర్భంగా మండలంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుందన్నారు. మండల వ్యాప్తంగా మొత్తం 38 గ్రామ పంచాయతీలకు గాను 8 క్లస్టర్లుగా విభజించి 5 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో న్యాల్కల్ , చాల్కి, మిర్జాపుర్ (బి), గుంజేటి, మామిడ్గిలలోని రైతు వేదికల్లో నామినేషన్ కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే కేంద్ర సమీపంలో 200మీటర్ల లైన్, 100మీటర్ల లైన్ వేయబడి ఉంటుందని, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తిగత వాహనాలు 200మీటర్ల లైన్ సమీపంలో పార్కింగ్ చేయాలన్నారు. 100మీటర్ల లైన్ లోపు ఎవరూ కూడా వాహనాలు కూడా ఆపవద్దన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే కేంద్రంలోకి ప్రవేశం ఉంటుందని, నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులు ఎవరైనా ర్యాలీతో రావాలనుకుంటే 24గంటల ముందస్తుగా ఎమ్మార్వో అనుమతి తప్పనిసరి అని సూచించారు. సోషల్ మీడియా వేదికల్లో రెచ్చగొట్టే , ద్వేషపూరిత, వర్గ వైషమ్యాలు రేకెత్తించే వ్యాఖ్యలు, పోస్టులు, వీడియోలు పెడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి తమకు సహకరించాలని వారు కోరారు.

# ఎన్నికలు సజావుగా సాగేలా చూడండి

## అధికారులకు జెడ్పి సీఈవో జానకి రెడ్డి ఆదేశం

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



మూడో విడత సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 3వ తేదీ నుండి జరగనున్న నామినేషన్ల స్వీకరణ సజావుగా సాగేలా అధికారులు చూడాలని సంగారెడ్డి జిల్లా జడ్పీ సీఈవో జానకి రెడ్డి అధికారులను ఆదేశించారు. నేటి నుంచి మండలంలో నామినేషన్ల దాఖలు చేయనున్న సందర్భంగా మంగళవారం నాడు న్యాల్కల్ లో అయాచగల అధికారులతో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో జానకి రెడ్డి మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలోని ఆయా డివిజన్ ల పరిధిలో ఇప్పటికే తొలి విడత, రెండో విడత నామినేషన్లు మంగళవారంతో ముగిశాయని, బుధవారం నుంచి మూడో విడత నామినేషన్ల దాఖలు చేయనట్టు ఆయన తెలిపారు. అందుకు నామినేషన్లు వేసేందుకు కేంద్రాలకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అభ్యర్థులు సమయపాలన పాటించి సాయంత్రం 5 గంటల్లోపు టోకన్లు తీసుకొని రెడీగా ఉండి అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ విషయాన్ని అభ్యర్థులందరూ గమనించాలని కోరారు. ఆయన వెంట ఎంపీడీవో షా గుప్త ఇఫత్, ఎంపీ ఓ సౌజన్య తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లో బిఆర్ఎస్ జెండా ఎగరాలి.

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**



గ్రామాల్లో బిఆర్ఎస్ జెండా ఎగరాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.కుకునూరుపల్లి మండలం రాయవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ ఉపసర్పంచ్ గుర్రం మహేందర్ కమ్మరి రవి బిస్పి మండల ప్రెసిడెంట్ బక్కోళ్ల కరుణాకర్ ఎడబార్ల రాజు గుర్రం పరుశరాములు పెర్కా రంగస్వామి రాగం అనిల్ రణం కార్తీక్ లు మంగళవారం మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసగించారు .ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్డిసి వంటేరు ప్రతాపరెడ్డి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు దేవి రవీందర్ ఎక్కాల దేవి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మిర్జాపూర్ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి ట్రైనీ కలెక్టర్, జడ్పీ సీఈఓ

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



మూడో విడత జరుగనున్న సర్పంచు ఎన్నికల సందర్భంగా మంగళవారం మండలంలోని మిర్జాపూర్ అభ్యర్థుల వేసే నామినేషన్ కేంద్రాన్ని ట్రైనీ కలెక్టర్ ప్రతిభా శేఖర్, జడ్పీ సీఈఓ జానకిరెడ్డిలు సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయా క్లస్టర్ల పరిధిలో వచ్చే గ్రామాలకు సంబంధించిన అభ్యర్థులకు నామినేషన్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండాచూసే బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలాగే అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలు పాటించి సాయంత్రం 5గంటల్లోపు నామినేషన్లకు సంబంధించి టోకెన్ తీసుకుంటే నామినేషన్లు వేసేందు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 5 తరువాత నామినేషన్లస్వీకరించడం కుదరదన్నారు. ఈ విషయాన్ని అభ్యర్థులందరు గుర్తించి గమనించాలన్నారు. వారి వెంట ఆర్ఓ వెంకట్ రెడ్డి, ఏఆర్ఓ ఈర్షద్ తదితరులు ఉన్నారు.

# నేడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సమాన హక్కులకోసం సామూహిక అంకితభావం.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..**

.ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంను నిర్వహిస్తారు. వికలాంగుల హక్కులు, అభివృద్ధి, సాధికారత మరియు వారి కోసం సమాజంలో సమాన అవకాశాల సృష్టి పట్ల అవగాహన పెంచడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం.ఐక్యరాజ్యసమితి 1992లో ఈ దినోత్సవాన్ని ప్రకటించిన తరువాత ప్రపంచ దేశాలు వికలాంగుల కోసం విధానాల రూపకల్పన, ఉపాధి అవకాశాలు, విద్యా హక్కులు, ఆర్థిక సహాయం, ఆరోగ్య సేవలను మెరుగుపరిచే దిశగా పలు చర్యలు తీసుకుంటున్నాయి.తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రభుత్వం వికలాంగులకు ప్రత్యేక పింఛన్లు, స్కాలర్‌షిప్పు, సహాయక పరికరాల పంపిణీ, ఉపాధి శిక్షణ కేంద్రాలు, ప్రత్యేక రిజర్వేషన్లు వంటి పథకాలను అమలు చేస్తోంది.ఈ దినోత్సవ సందర్భంగా సమాజం మొత్తం వికలాంగులను దయాపూర్వకంగా కాకుండా సామర్థ్యంతో కూడిన పౌరులుగా చూడాలి అని నిపుణులు సూచిస్తున్నారు. వారి ప్రతిభను గుర్తించి అవకాశాలు కల్పించడం నిజమైన అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు.

# నేటి నుండి మూడవ విడత నామినేషన్ ప్రక్రియ

**నర్సాపూర్, చిలిపిచేడ్, కౌడిపల్లి, కొల్చారం, శివంపేట్, వెల్దుర్తి, మాసాయిపేట్, మండలాల్లో నామినేషన్ స్వీకరణ కి ఏర్పాట్లు పూర్తి.**

**ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి.**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే మూడవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.రేపటినుండి జరగబోవు మూడో విడత నామినేషన్ ప్రక్రియ లో భాగంగా కొల్చారం ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం సందర్శించారు.ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు..07మండలాలకు సంబంధించిన 183 గ్రామపంచాయతీలు, 1528 వార్డులకు జరిగే మూడవ విడత నామినేషన్ ప్రక్రియ కి సంబందించి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉన్నారన్నారు5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని,నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని,ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రక్రియ ను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణ లో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని.. నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసాచారి, ఎంపీడీవో , రిటర్నింగ్ అధికారులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంది పంటపై రైతులకు అవగాహన

**న్యాల్కల్ సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలోని రామతీర్థం గ్రామంలో రైతులు సాగు చేసిన కంది పంటలో సస్యరక్షణ చర్యలపై రైతులకు మంగళవారం నాడు బసంత్ పూర్ ఏఆర్ ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ విజయ్ కుమార్, జహీరాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకుడు బి. బిక్షపతి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పొలంలో ప్రస్తుత కంది పంట ఎలా ఉంది.. ఎలాంటి మందులు పిచికారి చేయాలి తదితర విషయాలపై రైతులకు తప్పని అవగాహన ఉండాలని, ఏదైనా ఉంటే తమకు సమాచారం అందిస్తే పంట ఎదుగుదలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో కంది, శనగపచ్చ నివారణకు ఇమామెట్టిన్ బెంజ్వైట్ 0.5 ఎంఎల్ ఫర్ లీటర్ పిచికారి చేసుకోవాలని, పూత రాలుడు నివారించడానికి13:0:45 ఐదు గ్రాములు ఒక లీటర్ కి కలిపి స్ప్రే చేసుకోవాలని రైతులకు సూచించారు. అంతకు ముందు జాతీయ ఆహార భద్రతా పథకం కింద సబ్సిడీపై ఇచ్చిన ఎల్ ఆర్ జి 52 కందిరకం యొక్క పంటను కూడా పరిశీలించి రైతులు ఈ రకం వేసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అవినాష్ వర్మ, ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలం ఉజలంపాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి వెంకట్ రావు, ఏసప్ప, కిష్టప్ప, దావీద్, తుకారం, నగేష్, మారుతి రెడ్డి గారితోపాటు వారి అనుచరులు కుటుంబ సభ్యులు సుమారు 70 మంది కాంగ్రెస్ పార్టీని వీడి నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి సమక్షంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు..చేరిన వారిని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మొగులప్ప, మాజీ సర్పంచ్ సంగప్ప, చాప్ట(కె)గ్రామ పార్టీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, నాయకులు లక్ష్మణరావు పటేల్, గోవర్ధన్ రెడ్డి, అశోక్ రెడ్డి, వెంకట్ రావు పటేల్, దత్తు పటేల్, పెంటారెడ్డి, నరసింహ చారి, హనుమంతు, వెంకన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆదరిస్తే అభివృద్ధి చేస్తా...

**చేర్యాల మేజర్ న్యూస్ ....**



ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని చేర్యాల మండలం కడవేరుగు గ్రామ సర్పంచ్ అభ్యర్థి మడికొండ శ్రీనివాసరావు అన్నారు. తాను గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు నేడు జరిగే ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటి చేస్తున్న అని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి, అభివృద్ధి చేస్తాను అని, గ్రామపంచాయతీ వ్యవస్థపై అవగాహన కలిగిన వ్యక్తిగా పోటీలో నిలుస్తున్నానని అన్నారు. గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందు ఉండే యువకుడిగా మీ ముందుకు వస్తున్నానని గ్రామ ప్రజలు తనకు అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయానికి గిరి ప్రదక్షణ రోడ్డు నిర్మించండి.

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్



అమీన్ పూర్ మునిసిపల్ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానానికి గిరి ప్రదక్షణ రోడ్డు నిర్మాణం చేయాలనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ మంగళవారం బీజేపీ పట్టణ అధ్యక్షులు అనిల్ చారి తో కలసి దేవాలయం %జూా% శశిధర్ గుప్తా మరియు ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ కు మొమోరాండం ఇచ్చారు. ఈసందర్భంగ అయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలోనె ప్రముఖమైన క్షేత్రం, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం, ఇట్టి దేవాలయానికి మహాశివరాత్రి, కార్తీకమాసం, శ్రావణ మాసం సమయంలో భక్తులు లక్షలాదిగా విచ్చేసి దర్శనం చేసుకుంటారు. ఇట్టి దేవాలయం ఆలయ ప్రాంగణ స్థలం కబ్జాలకు గురి అవుతుందడంతో లక్ష లదిగ విచ్చేసే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ఇక్కడి స్థలాలు కబ్జా కాకుండా చూడటమే గాక శివాలయం ముందునుండి వెంకటేశ్వర ఆలయం, కింది బాగం గుండ పద్మశాలి భవనం, గోశాల, శివానంద ఆశ్రమం, కలుపుకొని శివాలయం వరకు గిరి ప్రదక్షణ రోడ్డును నిర్మిస్తే భక్తులకు సౌకర్యవంతంగ ఉండడమే కాకుండా ఆలయ స్థలం కబ్జా కాకుండా కాపాడిన వాళ్ళం అవుతామని గ్రామ పెద్దల ఆలోచనతో తక్షణమే గిరి ప్రదక్షణ రోడ్డుప్రారంభించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్, పట్టణ అధ్యక్షులు అనిల్ చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆగరెడ్డి, కొత్తపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శులు రమేష్ రెడ్డి, శ్రావణ్, ఉపాధక్షులు రమాదేవి, మహిళామోర్చ ప్రధాన కార్యదర్శి తులసి, సుమంత్, బంటు, ప్రవీణ్, పెద్ద వీరేష్, కిరణ్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.




## విస్తృత తనిఖీలు నిర్వహించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

చేగుంట,శంకరంపేట( ఏ),మెదక్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.నామినేషన్ కేంద్రం లో నామినేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.రిజిస్టర్లు పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. సజావుగా పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉందా అని పక్కాగా పరిశీలన చేసుకోవాలని సూచించారు.నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను నిర్వహిస్తున్నారా అని పరిశీలన జరిపారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటిస్తూ నామినేషన్ పక్రియ కొనసాగాలన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

**జిన్నారం మేజర్ న్యూస్:**

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలను నిరంతరాయంగా అందిస్తామని తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ డైరెక్టర్ చక్రపాణి అన్నారు. మంగళవారం బొల్లారం మున్సిపల్ పరిధిలో విద్యుత్ అధికారులు సిబ్బంది తో ఆయన బస్తిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు వార్డులలో పర్యటించి వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.కరెంటు సమస్యలు పాత స్తంభాలు మార్చడం కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడం వైర్లు ప్రమాదకరంగా ఉన్న సమాచారాన్ని వినియోదారులు ఫిర్యాదు చేసినట్లయితే వెంటనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందిస్తామన్నారు. నేడు విద్యుత్ వినియోగం ఎక్కువైందన్నారు. వాటికి అనుగుణంగానే ఎప్పటికప్పుడు 24 గంటల పాటు విద్యుత్ సేవలను అందించేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. విద్యుత్ సేవలందించే సిబ్బందికి ప్రజలు వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఎస్ సి సుధీర్ కుమార్, పటాన్చెరు డి ఈ భాస్కర్ రావు, ఏడి మాధవరావు, ఏ ఈ రామకృష్ణారెడ్డి, విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు, మాజీ కౌన్సిలర్లు బాలమణి రత్నం, పి.చంద్రయ్య పాల్గొన్నారు.

# దత్త జయంతికి దత్తగిరి ముస్తాబు

## నేటి నుంచి శ్రీ దత్త, చండీ యజ్ఞం 4న దత్తాత్రేయ జయంతి



**ఝరాసంగం/జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రంలోనే దత్తక్షేత్రాలలో ప్రసిద్ధి చెందింది. ప్రకృతి రమణీయతల మధ్య వెలసిన సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో మార్గశిర పౌర్ణమి ఈ నెల 4న దత్తజయంతి వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దత్తజయంతి సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి అవధూతగిరి, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం పర్యవేక్షణలో ఈనెల 2, 3, 4 తేదీల్లో 21 యజ్ఞగుండాలతో దత్తయజ్ఞాలు, శ్రీచండీ హెూమం మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు అవధూతగిరి మహారాజ్, సిద్దేశ్వరనందగిరి పేర్కొన్నారు. యజ్ఞాల కోసం ప్రత్యేక యాగశాల ఏర్పాటు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా నలుమూలల నుంచి కాకుండా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తుల తరలిరానున్నారు. భక్తుల సౌకర్యార్థం పచ్చటి పందిళ్లు, తాగునీరు, భోజన వసతి, భక్తులకు దర్శనం కోసం క్యూలైన్లు ఏర్పాటు చేశారు. దత్తాత్రేయ మందిరం, జ్యోతిర్లింగాల మండపం, ఆత్రేయ మహర్షి, అనసూయ, గోమందిరం, రేణుకామాత మందిరాలకు రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరణ చేశారు. వైద్యాధికారి డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఝరాసంగం ఎస్ ఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

# ముగిసిన సర్పంచు వార్డు సభ్యుల నామినేషన్ల

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలో రెండవ విడత ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం నాడు వివిధ పార్టీల నుండి సర్పంచ్ కోసం మరియు నామినేషన్లు వార్డు మెంబర్ల నామినేషన్ దాఖలయ్యాయి అని ఎన్నికల అధికారులు అందులో భాగంగా సిరూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి సిహెచ్ అంబబాస్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు



# గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

## -వనంపల్లి సర్పంచ్ అభ్యర్థి ఎంపీ జగదీశ్వర్ పాటిల్



**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

తమ గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని తనను అందరూ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఝరాసంగం మండలంలోని వనంపల్లి సర్పంచ్ అభ్యర్థి మాలి పటేల్ జగదీశ్వర్ పాటిల్ కోరారు.వనంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో పలు సమస్యలు నెలకొనడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దళిత,వెనుకబడిన తరగతుల చెందిన ఎన్నో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని,వారి పేదరిక నిర్మూలన కోసం సంక్షేమ పథకాలు మంజూరు చేయించి ఆదుకోవడం జరుగుతుందన్నారు.ఎంతోమంది చదువుకుని గ్రామంలో నిరుద్యోగులుగా మిగిలిపోయారని వారికి ఉపాధి పథకాలు మంజూరు చేయిస్తానన్నారు.చాలా మందికి పక్క గృహాలు లేకపోవడంతో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని అర్హులైన వారందరికీ పక్కా గృహాలు మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు.అర్హులైన వారందరికీ సామాజిక పెన్షన్లు,రేషన్ కార్డులు మంజూరు చేయిస్తానన్నారు.రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక ప్రతి ఏటా నష్టపోతున్నారని కమర్షియల్ పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించి వారి అభ్యున్నతి కోసం పాటుపడతానన్నారు.గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చోట బోర్లు వేయించి మినీ ట్యాంకులు నిర్మించడం జరుగుతుందన్నారు.గ్రామంలో అవసరమైనచోట మురికి కాలువలు,సీసీ రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీకి సొంతభవనం, ఎస్సీ,బీసీ కమ్యూనిటీ భవనాల మంజూరు కోసం కృషి చేస్తానన్నారు. వనంపల్లి నుండి సిద్దాపూర్,మిర్జాపూర్ గ్రామాల వైపు ధ్వంసమైన రోడ్ల మరమ్మతులకై నిధులు మంజూరు చేయించడం జరుగుతు ందన్నారు.గ్రామం నుండి రామచందర్,టోప్యా నాయక్ తండాలు,సేరిగడ్డ పొలాల వైపు గల రోడ్ల పునరుద్ధరణ కోసం కృషి చేస్తానన్నారు.పంట పొలాలకు దారులు సక్రమంగా లేక రవాణా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని వాటికి పక్కా రోడ్లు వేయిస్తానన్నారు.అందరికీ అందుబాటులో ఉండి కుల మతాలకు అతీతంగా గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి కోసం అహర్నిశలు పాటు పడతానని అందరూ ఆశీర్వదించి తనను భారీ మెజారిటీతో సర్పంచుగా గెలిపించాలని అభ్యర్థి ఎంపీ జగదీశ్వర్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# నూతన జంటను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

చంద్రశేఖర్ , శ్రీజ నూతన దంపతులను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆశీర్వదించారు. సంగారెడ్డి మండలం తాళ్లపల్లి గ్రామంలోని చంద్రశేఖర్ నివాసానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కార్యకర్తలతో వెళ్లారు... సర్పంచ్ అభ్యర్థిగా శ్రీజను గెలిపించాలని ,గ్రామస్థులకు సూచించారు... ప్రతి గడప గడపకు వెళ్ళి ఓటు వేయాలని అభ్యర్థించాలని సూచించారు... ఎక్కడ అధైర్య పడద్దని పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భరోసా కల్పించారు... కార్యక్రమంలో మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీలు మనోహర్ గౌడ్, కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, నాగరాజ్ గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీ కౌన్సిలర్ విష్ణు తదితరులు ఉన్నారు.

# ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటుకు కాలనీ ప్రజల తీవ్ర వ్యతిరేకత...




## ఎమ్మెల్సీ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేత...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు సమీపంలో సర్వేనెంబర్ 196 వద్ద ఎస్టిపి ప్లాంటును ఏర్పాటు చేయొద్దు అని కాలనీ ప్రజల ఆందోళన, ఎమ్మెల్సీ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు రమేష్ మాట్లాడుతూ... అమీన్పూర్ పెద్ద చెరువు సమీపంలో ఎస్ టి పి ప్లాంట్ నిర్వహించవద్దు అని కాలనీవాసులు వేడుకుంటున్నారు. నిత్యం మురుగు తో అపార్ట్మెంట్ మరియు బ్లాకుల లో ఉండే కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతాం అని ఆయన అన్నారు. ఇతర ప్రాంతాల కెని మురుగునీరు చేరి ఎస్టిపి ప్లాంట్లకు రావడంతో నిత్యం రోగాల బారిన పడుతాం అని ఆయన తెలిపారు. తక్షణమే ఎస్ టి పి ప్లాంట్ ఇక్కడ కాలనీకి దగ్గరలో ఏర్పాటు చేయవద్దని వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో ప్రతాపరెడ్డి వెంకట్, శరత్ సరస్వతి శ్రీకాంత్ రెడ్డి హరి సుదర్శన్ వెంకటేశ్వరరావు శ్రీరామ్ రామ్మోహన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, వార్డు అభ్యర్థులకు గుర్తులు ఎలా కేటాయిస్తారో తెలుసా..?




పంచాయతీ ఎన్నికల్లో గుర్తుల కేటాయింపు కీలక ఘట్టం. నామినేషన్ల ప్రక్రియ పూర్తవడంతో అభ్యర్థులకు గుర్తులు కేటాయించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దేన్ని ఆధారంగా గుర్తులు కేటాయిస్తారు..? సర్పంచ్, వార్డు సభ్యులకు కేటాయించే గుర్తులు ఏమిటి..? అనే విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం..

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల హడావిడి పెరిగింది. తొలి విడత నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో అభ్యర్థులు బుజ్జగింపుల పని మొదలెట్టారు. 3న పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా తెలాల్సిఉంది. మరోవైపు ఎన్నికల అధికారులు అభ్యర్థులకు గుర్తులు కేటాయించే ప్రక్రియ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. సర్పంచ్ వార్డు మెంబర్ ఎన్నిక కోసం గుర్తులు ఎలా కేటాయిస్తారు? గుర్తుల కేటాయింపు ప్రాసెస్ ఎలా ఉంటుంది?

మొదటి విడత ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పూర్తిచేసుకుని బరిలో నిలిచిన అభ్యర్థులకు ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించనున్నారు. మరోవైపు రెండో విడత నామినేషన్ ప్రక్రియ ముగియడంతో అభ్యర్థులను బుజ్జగించే ప్రక్రియలో మిగతా అభ్యర్థులు ఉన్నారు. దీంతో తెలంగాణ పల్లెల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి జోరందుకుంది. పార్టీ రహితంగా నిర్వహించబడే ఈ ఎన్నికల తొలి విడత నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన విజయవంతంగా పూర్తయ్యాయి. ఇప్పుడు బరిలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ఖరారు చేసేందుకు ఎన్నికల సంఘం కీలక ఘట్టాన్ని పూర్తి చేయనుంది.ఎన్నికల షెడ్యూల్ ప్రకారం.. మొదటి విడతలో నామినేషన్లు వేసిన అభ్యర్థులు డిసెంబరు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు తమ నామినేషన్లను వెనక్కి తీసుకునే అవకాశం ఉంది. ఈ గడువు ముగిసిన వెంటనే.. పోటీలో నిలిచిన అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ప్రక్రియ ప్రారంభిస్తారు. తెలుగు అక్షర క్రమం ఆధారంగా పంచాయతీ ఎన్నికల్లో గుర్తుల కేటాయింపు ఉండనుంది. పంచాయతీ ఎన్నికల్లో గుర్తుల కేటాయింపు పూర్తిగా తెలుగు అక్షర క్రమం ఆధారంగా ఉంటుంది. అభ్యర్థులు నామినేషన్ వేసిన డాక్యుమెంట్‌లో తమ పేరును ఏ విధంగా పేర్కొంటే.. ఆ పేరులోని మొదటి అక్షరం ఆధారంగానే గుర్తుల కేటాయింపు జరుగుతుంది.అభ్యర్థుల పేరులోని మొదటి అక్షరం ఆధారంగా పోటీదారులకు గుర్తులు కేటాయింపు జరుగుతుంది. కొందరు అభ్యర్థులు తమ ఇంటిపేరును ముందుగా, మరికొందరు తమ పేరును ముందుగా పేర్కొంటారు. పేరుకు ముందు భాగంలో ఉన్న అక్షరం ఆధారంగానే ఈ క్రమాన్ని నిర్ణయిస్తారు. ఇది అభ్యర్థులు తమ బ్యాలెట్ స్థానాన్ని ప్రభావితం చేయడానికి ఉపయోగించే ఒక వ్యూహం కూడా. సర్పంచి ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సంఘం 30 ప్రత్యేక గుర్తులను కేటాయించింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరూ నచ్చకపోతే తమ నిరసనను తెలియజేసేందుకు నోటా గుర్తు కూడా అందుబాటులో ఉంటుంది.

ప్రాధాన్యత క్రమంలో మొదట ఉంగరం, కత్తెర, బ్యాటు, ఫుట్‌బాల్, లేడీ పర్సు, టీవీ రిమోట్, టూత్‌పేస్టు, స్పానర్, చెత్తడబ్బా, నల్లబోర్డు, బెండకాయ, కొబ్బరితోట, వజ్రం, బకెట్, డోర్‌హ్యాండిల్, టీ జల్లెడ, మంచం, టేబుల్, బ్యాటరీ లైట్, బిస్కెట్, వేణువు, చెప్పులు, గాలి బుడగ, క్రికెట్ స్టంప్స్ వంటి నిత్యజీవితంలో ఉపయోగించే వస్తువులకు సంబంధించిన గుర్తులు కేటాయించారు. సర్పంచి అభ్యర్థులకు సంబంధించిన గుర్తులను గులాబీ రంగు బ్యాలెట్ పేపర్‌పై ముద్రించారు.వార్డు సభ్యుల ఎన్నికల కోసం ఎన్నికల సంఘం 20 గుర్తులను కేటాయించింది. నోటాతో కలిపి మొత్తం 21 గుర్తులు ఉంటాయి. గౌను, గ్యాస్ పొయ్యి, స్టూల్, గ్యాస్ సిలిండర్, బీరువా, ఈల, కుండ, డిష్ ఆంటినా, గరాటా, మూకుడు, ఐస్‌క్రీమ్, గాజు గ్లాసు, పోస్టు డబ్బా, కవరు, హాకీ కర్ర బంతి, నెక్‌టై, కటింగ్ ప్లేయర్, పెట్టె, విద్యుత్తు స్తంభం, కెటిల్, నోటా వంటి సాధారణ గుర్తులను కేటాయించారు. వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించిన గుర్తులను తెల్ల రంగు బ్యాలెట్ పేపర్‌పై ముద్రిస్తారు.గుర్తుల కేటాయింపు పూర్తి అయిన వెంటనే.. ఆయా గ్రామాల్లో పోలింగ్ ప్రక్రియకు అవసరమైన బ్యాలెట్ పేపర్లను ముద్రించి పంపిణీ చేయనున్నారు. గ్రామాల్లో ఎన్నికల కోడ్, పోలింగ్ ఏర్పాట్లకు సంబంధించిన చర్యలను అధికారులు వేగవంతం చేస్తున్నారు. తొలి విడత ఎన్నికలకు ఈనెల 11న పోలింగ్, అదే రోజు ఫలితాలు ప్రకటించనున్నారు.

## ముగిసిన రెండో విడత నామినేషన్‌ల ప్రక్రియ

**అందోల్ మేజర్ న్యూస్:**

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రెండవ విడత నిర్వహించనున్న సర్పంచ్ స్థానాల నామినేషన్‌ల ప్రక్రియ మంగళవారం నాటితో ముగిసింది. అందోలు మండలంలోని 25 గ్రామ పంచాయతీలకు గాను సర్పంచ్ స్థానాలకు 161నామినేషన్‌లు రాగా, 224వార్డు స్థానాలకు గాను 548నామినేషన్‌లు దాఖలయ్యాయి. సర్పంచ్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్‌లను వేశారు. ఈ నెల 3వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన, 6వ తేదీన నామినేషన్‌ల ఉప సంహరణ ఉండగా, ఈ నెల 14వ తేదీన పోలింగ్ జరగనుంది.

## ఆడపిల్ల పుడితే రూ.2వేలు.. హామీలు నేరవేర్చకుంటే తొలగించండి..

### సర్పంచ్ అభ్యర్థి బాండ్ పేపర్ వైరల్..



పల్లెల్లో పంచాయతీ పోరు హీటెక్కుతోంది.. గెలుపు కోసం అభ్యర్థులు హామీల వర్షం కురిపిస్తున్నారు.. రాజకీయ జీవితంలో సర్పంచ్ పదవి మొదటి అడుగు కావడంతో ఈ అవకాశాన్ని వదులుకోవద్దని అభ్యర్థులు గెలుపు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.. ఈ పోటీలో గెలుపు తప్ప ఓటమి ఉండకూడదని చాలామంది ఏకగ్రీవం చేసుకునేందుకు గ్రామస్తులను హామీలతో ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

పల్లెల్లో పంచాయతీ పోరు హీటెక్కుతోంది.. గెలుపు కోసం అభ్యర్థులు హామీల వర్షం కురిపిస్తున్నారు.. రాజకీయ జీవితంలో సర్పంచ్ పదవి మొదటి అడుగు కావడంతో ఈ అవకాశాన్ని వదులుకోవద్దని అభ్యర్థులు గెలుపు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.. ఈ పోటీలో గెలుపు తప్ప ఓటమి ఉండకూడదని చాలామంది ఏకగ్రీవం చేసుకునేందుకు గ్రామస్తులను హామీలతో ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.. తమపై నమ్మకం కలిగేలా ఏకంగా బాండ్ పేపర్లు సైతం రాసిస్తున్నారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామానికి చేయబోయే పనులు ఇవేనంటూ ఒకరిని మించి మరొకరు బాండ్ పేపర్ల పై హామీలు గుప్పిస్తున్నారు.

మెదక్ జిల్లా హవేలీ ఘన్ పూర్ మండలం రాజుపేట తండా, కాప్రాయిపల్లి గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుక్కల మౌనిక 100 రూపాయల బాండ్ పేపర్ పై 15 అంశాలతో కూడిన ఎన్నికల మేనిఫెస్టో హామీ పత్రం మెదక్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.. తనను గెలిపిస్తే గ్రామంలో ఆడపిల్ల పుడితే 2000 రూపాయలు, తీజ్ పండుగ కోసం 20,000 రూపాయలు ముదిరాజ్ బోనాల పండుగకు 8000, ఎల్లమ్మ బోనాల పండుగకు 3000 రూపాయలు ఇస్తానని రాశారు.. అలాగే.. గ్రామంలో ఎవరైనా అకాల మరణం చెందితే వారికి ఆపద్బాంధు పథకం కింద అంత్యక్రియల కోసం 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని.. తదితర అంశాలతో కూడిన 15 హామీలను 100 రూపాయల బాండ్ పేపర్ పై రాసిచ్చారు..ఇవి అమలు చేయకుంటే తనను జిల్లా కలెక్టర్ ద్వారా కానీ.. జిల్లా న్యాయస్థానం ద్వారా గాని తొలగించాలంటూ 100 రూపాయల బాండ్ పేపర్ పై ముద్రించడం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి తాను కట్టుబడి ఉన్నారని ప్రజలకు సేవ చేయడం కోసమే ఈ మేనిఫెస్టో తయారు చేయడం జరిగిందన్నారు.. గ్రామస్తులు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తనకు అవకాశం ఇవ్వాలని గ్రామస్తులను వేడుకుంటుండం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## "ఇష్టా ఫెస్ట్ - 2025" వేడుకలను ప్రారంభించిన

# ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం






(మొదటి పేజీ తరువాయి..)

విచ్చేశారు. మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ వేడుకల్లో మంగళవారం నాడు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. వేదికపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథికి శాలువా కప్పి, స్మారక చిహ్నాన్ని చైర్మన్ కార్తీక్ కోట, డైరెక్టర్ కె. వినోద్ కుమార్ అందజేశారు, ఎన్డీఏ విద్యార్థులు నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడలు, కళలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలి. ఇలాంటి ఫెస్టివల్స్ మనలోని సామర్థ్యాలను బయటకు తీసుకువస్తాయి" అని పేర్కొన్నారు. విద్యాసంస్థలు కేవలం విద్యార్థుల్లోని ర్యాంకులను, మార్కులను చూస్తున్న ఈ రోజుల్లో వారిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడం కోసం ఐఐటి చుక్క రామయ్య ఇష్టా విద్యాసంస్థలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా మంచి విషయమని పేర్కొన్నారు. కాలేజీలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించిన ఫిజికల్ డైరెక్టర్లను అభినందించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన డి వెంకటేశ్వర్ రావు ఫుడ్ ఫెస్ట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ సుంకరి నరేష్ మాట్లాడుతూ కేవలం చదువులు గురించే ఆలోచన చేయకుండా విద్యార్థులకి మూడు రోజులు పాటు స్పోర్ట్స్ మీట్, ఫుడ్ ఫెస్ట్ , కల్చరల్ ఫెస్ట్ పేరుతోటి విద్యార్థులు క్రీడా పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కళా కార్యక్రమాలు, ఫుడ్ ఫెస్ట్‌తో సందడి చేస్తూ ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించిన విద్యాసంస్థల యాజమాన్యాన్ని మరియు ఫిజికల్ డైరెక్టర్లను అభినందించారు. ఈ సందర్భంగా ఐఐటి చుక్కారామయ్య ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట, డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఒత్తిడి లేని విద్యను అందించడమే మా విద్యాసంస్థల ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరు మా కార్యక్రమానికి ప్రత్యేక శోభనుతీసుకొచ్చింది" అన్నారు. ఈ కార్యక్రమం మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్టుగా విద్యాసంస్థల అకాడమిక్ డీన్ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పటేల్ గూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ రజిత, వైస్ ప్రిన్సిపల్ విజయ్ భాస్కర్ రెడ్డి, బీరంగూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ తులసి, వైస్ ప్రిన్సిపల్ పవన్ కుమార్, సంగారెడ్డి బ్రాంచ్ ప్రిన్సిపల్ డాక్టర్ రవి కిరణ్ రెడ్డి, విజన్ స్కూల్ ప్రిన్సిపల్ ఇబ్రహీం, సెయింట్ జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్ జోసెఫ్ బాబు, ప్రిన్సిపల్ సెల్వం, ఫిజికల్ డైరెక్టర్లు రమేష్, వెంకటరెడ్డి, అరుణ్ తోపాటు విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు




## ఎన్నికల్లో మద్దతు ఇస్తలేరు అని ఆత్మహత్యాయత్నం

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తనకు మద్దతు ఇవ్వడం లేదని మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైనమిది. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మండలం ఘనపురం గ్రామంలో మంగళవారం ఈ ఘటన జరిగింది. ఘనపురం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గణపురం ఎల్లయ్య ఘనపురం సర్పంచ్ పదవికి నామినేషన్ వేశాడు. సర్పంచ్ గా పోటీ చేస్తున్న తన కుటుంబ సభ్యులతో పాటు , ఇతర కుటుంబ సభ్యులు మద్దతు ఇవ్వకుండా ప్రత్యర్థికి మద్దతు ఇస్తున్నారని ఎల్లయ్య మనస్తాపానికి గురయ్యాడు. తీవ్ర మనస్థాపంతో తన సోదరుని ఇంటి వద్ద గడ్డి మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు ఇవే



**సిద్దిపేట్ మేజర్ న్యూస్**

ఈనెల 17న మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల కోసం మద్దూర్ దూల్మిట్ట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అభ్యర్థులు నామినేషన్ వేయుట కోసం ప్రత్యేక నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మద్దూర్ దూల్మిట్ట ఎంపీడీవోలు సోమిశెట్టి రామ్మోహన్, వీర రాజు లు మంగళవారం తెలిపారు. మద్దూరు మండలంలో మద్దూర్, రేబర్తి, లద్నూర్, దూల్మిట్ట మండలంలో దూల్మిట్ట, బైరాన్ పల్లి, కొండాపూర్ గ్రామాలలో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1) మద్దూర్ లో మద్దూర్, గాగిలాపూర్, నర్సాయపల్లి, గ్రామాలు 2) రేబర్తి లో రేబర్తి, వంగపల్లి, వల్లపట్ల, గ్రామాలు 3) లద్నూర్ లో లగ్నూర్, ధర్మారం, సలాకాపూర్, మర్మాముల గ్రామాల అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. దూల్మిట్ట లో 1) దూల్మిట్ట, జాలపల్లి, లింగాపూర్, 2) బైరాన్ పల్లి లో బైరాన్ పల్లి, బెక్కల్, తోర్నాల, 3) కొండాపూర్ లో కొండాపూర్, కూటిగల్, రెడ్యా నాయక్ తండ, హనుమ తండా, దుబ్బ తండ గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరించనున్నట్లు వివరించారు. ఈ కేంద్రాలకు ముగ్గురు రిటర్నింగ్ అధికారులు ముగ్గురు సహాయక రిటర్నింగ్ అధికారులతో పాటు అదనంగా ఒక ఆర్ఓ, ఏ ఆర్ ఓ ను కేటాయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ఏజీ రహీం, ఎంఈఓ వరదరాజు, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ వేణుగోపాల్, మాస్టర్ ట్రైనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హుస్నాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

**సిద్దిపేట్ మేజర్ న్యూస్**



ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా నేడు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొననున్నారు. బహిరంగ సభ ఏర్పాట్లను హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యవేక్షించారు. హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ గిరిజన గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు హుస్నాబాద్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు.